దంతాలపల్లి: రామవరంలో కాల్వను పరిశీలిస్తున్న అధికారులు

కాల్వలు, చెరువులు, పంటల పరిశీలన

నమస్తే నెట్‌వర్క్, మార్చి 17: కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సోమవారం జిల్లాలోని కాల్వలు, చెరువులను పరిశీలించారు. మహబూబాబాద్ మండలం వీఎస్ లక్ష్మీపురంలో కాల్వలు, చెరువులను తహసీల్దార్ భగవాన్‌రెడ్డి పరిశీలించారు. ప్రస్తుతం ఎస్సారెస్పీ కాల్వ వారబందీ విధానంలో నీరు నడుస్తోందని, వేసవిలో నీటి సమస్యలు ఉంటే తెలియజేయాలని రైతులకు సూచించారు. డోర్నకల్ మండలం పెరుమాండ్ల సంకీస, గొల్లచర్ల, ముల్కలపల్లి వద్ద ఎస్సారెస్పీ జలాలను తహసీల్దార్ కృష్ణవేణి పరిశీలించారు. దంతాలపల్లి మండలం రామవరంలో డీబీఎం 60ఎస్సారెస్పీ కాల్వ నుంచి 9ఎల్ కాల్వ తవ్వకం పనుల్లో కొంత భూమి సమస్యల వల్ల నిలిచిపోగా తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. కాల్వ తవ్వకానికి రైతులు సహకరించాలని కోరారు. ఐబీ శాఖ డీఈ రాజ్‌కుమార్, ఏవో వాహిణి, ఆర్ఐ నజీమోద్దీన్ పాల్గొన్నారు. నర్సింహులపేట మండలం పెద్దనాగారంలో ఎండిపోతున్న పంటలు, ఎస్సారెస్పీ కాల్వలను తహసీల్దార్ నాగరాజు పరిశీలించారు. ఎస్సారెస్పీ కాల్వలో సాగునీరు వారం విడిచి వారం వస్తుందని తెలిపారు. ఏవో వినయ్‌కుమార్, ఏఈవో బాబు పాల్గొన్నారు. దంతాలపల్లిలో ఎండిన పంటలను తహసీల్దార్ చంద్రరాజేశ్వర్ పరిశీలించారు. వరి చివరి దశలో సాగునీరు లేక ఎండిపోతున్నట్లు అధికారుల ఎదుట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏవో వాహిణి పాల్గొన్నారు.

ఎండిన వరి పంట పరిశీలించిన ఏవో

'నమస్తే' కథనానికి స్పందన

పెద్దవంగర : మండలంలోని గంట్లకుంటలో ఎండిన వరి పంటను ఏవో స్వామి సోమవారం పరిశీలించి వివరాలు సేకరించారు. సాగునీరు లేక వరి పంట ఎండుతోందని 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. సోమవారం సందర్శించి రైతులతో మాట్లాడారు. ఎండిన వరి పంట వివరాలు సేకరించి అధికారులకు పంపుతామని తెలిపారు. ఏఈఓ విశ్వశాంతి, రైతులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

మాజీ మంత్రి దయాకర్‌రావు



దేవునిబాయి తండాలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర/తొర్రూరు, మార్చి 17: అధైర్యపడొద్దు.. ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని దేవునిబాయి తండాకు చెందిన గుగులోత్ హర్యా ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటానని చెప్పారు. కాగా, అవుతాపురం, పోచంపల్లి, జయరాం తండాల్లో వివాహ వేడుకల్లో వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, నాయకులు సుధీర్‌కుమార్, కృష్ణమూర్తి, సోమనర్సయ్య, వెంకన్న, పటేల్‌నాయక్, శంకర్‌నాయక్, బుజ్జమ్మ, రవి పాల్గొన్నారు. కాగా, తొర్రూరు మండలం మాటేడుకు చెందిన దీకొండ వెంకన్న(డీలర్) కుమారుడి వివాహ రిసెప్షన్‌కు మాజీ మంత్రి ఎర్రబెల్లి హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. సీనియర్ నాయకులు పొనుగంటి సోమేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Female Marketing Executives for a Reputed Pvt. Ltd Company. Salary : 12,000/- to 20,000/-, Quli: Inter/Degree, Age: 24 to 30. Cont: 7660009009, 7036229903
NTW-332480

SHORT TERM COACHING

★Sri Chaitanya Junior College, Uppal. 45 Days BiPC-NEET and MPC-EAMCET. Contact: K. ASHOK REDDY, AO. Cell: 9441884705
NTW-000

PLOT FOR SALE

★హైదరాబాద్‌లో మరో న్యూయార్క్ లాంటి 4వ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు & ఇండ్లు అమ్మబడును. శ్రీశైలం హైవేకి మహర్దశ... ఆలస్యం చేయకండి... నేడు తక్కువ ధరలో కొనండి - రేపు కోటీశ్వరులు కండి. మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్ రూ. 6,000/-కే గజం. సంప్ర: 8008091512.
NT-330660

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ప్రజావాణి అర్జీలు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

మహబూబాబాద్ రూరల్, మార్చి 17: ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. సోమవారం కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజలను నుంచి అర్జీలు స్వీకరించారు. పట్టణంలో ప్రభుత్వ భూమి ఆక్రమించి రైస్‌మిల్లు నిర్మించారని, అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని ఎల్ హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో భీమానాయక్ వినతి పత్రం అందజేశారు. పట్టణానికి చెందిన జర్పుల జ్యోతి దివ్యాంగురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. గాంధీపురానికి చెందిన గందమల్ల నర్సయ్య తన భూమిలో మున్సిపల్ అధికారులు నర్సరీ గుంతలు తీస్తున్నారని పేర్కొన్నారు. దంతాలపల్లి, సూర్యపేట ప్రధాన రహదారిలో మద్యం షాపు ఉండటంతో ప్రజలకు ఇబ్బందవుతోంద, దాన్ని మార్పించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు భీమానాయక్

కలెక్టరేట్ ఎదుట నిరసనలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు

కులగణన ఆపరేటర్లకు రెమ్యునరేషన్ చెల్లించాలి

కులగణన ధ్రువపత్రాలను ఆన్‌లైన్ చేసిన తమకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ చిలువేరు వికాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కుల గణన సర్వే పత్రాలను తమతో ఆన్‌లైన్ చేయించి, ఇంతవరకు డబ్బులు అందించ లేదన్నారు. అనేక మార్లు మున్సిపల్ అధికారులను కోరినా ఫలితం లేదన్నారు. వెంటనే స్పందించి డబ్బులు ఇప్పించాలని, లేకపోతే భారీగా ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీని తరలించొద్దు

ముళ్లకంప అడ్డుగా వేసి అధికారులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

- మా గ్రామంలోనే కొనసాగించాలి
- అధికారులను అడ్డుకున్న గ్రామస్తులు
- పోలీసులు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం

నర్సింహులపేట, మార్చి 17 : 'గ్రామపంచాయతీని తరలించొద్దు.. మా గ్రామంలోనే కొనసాగించాలి' అని కోరుతూ గ్రామస్తులు అధికారులను అడ్డుకున్న ఘటన మండలంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని గోల్‌బొడ్డు తండా పరిధిలో బొడక, చర్లచంద్రు, ధన్సింగ్, దూప్య, గోల్, పూసలతండాలు మొత్తం ఆరు తండాలు కలిపి గోల్‌బొడ్డు తండా గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. బొడ్డతండా ప్రభుత్వ పాఠశాలలోని తాత్కాలిక గ్రామపంచాయతీ కార్యాలయం కొనసాగిస్తున్నారు. ఇటీవల ఐటీడీఏ నిధులతో గోల్‌బొడ్డతండా పరిధిలోని ధన్సింగ్ తండాలో నూతన జీపీ భవనాన్ని మాజీ సర్పంచ్ సరోజ నిర్మించారు. ఈ క్రమంలో అధికారులు జీపీ సామగ్రిని తరలించే క్రమంలో పోలీసులు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం జరిగింది. జీపీని తరలించొద్దని గ్రామస్తులు ముళ్ల కంపను అడ్డుగా వేశారు. అధికారులు ఎంత సర్ది చెప్పినా గ్రామస్తులు వినకపోవడంతో అధికారులు, పోలీసులు వెనుదిరిగి వెళ్లిపోయారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఇటీవల కలెక్టర్, డీపీవో, ఎంపీడీవోలను కలిసి వినతిపత్రం ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా తమ మాటలను వినే పరిస్థితుల్లో లేరని, గత్యంతరం లేక తాత్కాలిక భవనం వద్ద ఉండి అధికారులు, పోలీసులను అడ్డుకున్నట్లు తెలిపారు. తమ గ్రామానికి చెందిన రెండు ఎకరాల భూమిలో అన్ని కార్యాలయాలు ఇక్కడే కట్టిస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. తమకు చెందిన రెండు ఎకరాల భూమిలో 15గుంటల భూమిని మాజీ సర్పంచ్ భర్త కిషన్ తన పేర ఎక్కించుకున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ జీపీని ఇక్కడే ఉంచాలని డిమాండ్ చేశారు.

రైలుకింద పడి వ్యక్తి మృతి

డోర్నకల్, మార్చి 17: రైలుకింద పడి వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం జరిగింది. జీఆర్‌పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్, గుండ్రాతిమడుగు రైల్వేస్టేషన్ల నడుమ 443/4-6 కీలోమీటర్ వద్ద గుర్తుతెలియని రైలు నుంచి సుమారుగా 35ఏళ్లు వయస్సు గల వ్యక్తి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని జీఆర్పీ పోలీసులు స్వాధీనం చేసుకుని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రి మార్చురీ తరలించారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

సరూ (ఫైల్)

డోర్నకల్, మార్చి 17: విద్యుత్ షాక్‌తో ఓ మహిళ మృతిచెందిన ఘటన గుర్రాలకుంట తండాలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన నునావత్ సరూ(43) భర్త నునావత్ రాములుతో కలిసి కూలీ పనికి వెళ్లి వచ్చింది. స్నానం చేసి వచ్చి ఇంట్లోని ఫ్యాన్ స్విచ్ ఆన్‌చేసే క్రమంలో షాక్ కొట్టి అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి 20గుంటల భూమి ఉంది. భార్య భర్తలు ఆ భూమి సాగు చేసుకుని, కూలీ పనులకు వెళ్లి జీవిస్తున్నారు. ఇద్దరు కుమారులు. మృతురాలి కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారు.

పరీక్ష ప్యాడ్స్, సామగ్రి పంపిణీ

మహబూబాబాద్ రూరల్, మార్చి 17: మండలంలోని కంబాలపల్లి జడ్పీ హైస్కూల్‌లో సోమవారం స్ఫూర్తి ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలమెంట్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, సామగ్రి పంపిణీ చేశారు. హెచ్ఎం రమేశ్, రామసాయం శ్రీధర్‌రెడ్డి, కృష్ణయ్య, ఉపేందర్‌రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

ప్రభుత్వ వాహనాల ఫిట్‌నెస్ చెకింగ్

మహబూబాబాద్ రూరల్, మార్చి 17 : ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న ప్రభుత్వ వాహనాల ఫిట్‌నెస్‌ను రూరల్ సీఐ సర్వయ్య పరిశీలించారు. వాహనాల మైనర్ రిపేర్లు, కండీషన్‌పై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఎస్సై దీపికా, కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలింపు

డోర్నకల్, మార్చి 17: భార్యను హత్య చేసిన ఘటనలో అపస్మారక స్థితిలో చికిత్సపొందుతున్న భూక్యా రాముని కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం సోమవారం ఖమ్మంకు తరలించారు. మండలంలోని హూన్యతండాలో దంపతులు ఆదివారం గొడవ పడి కొట్టుకోగా, భార్య భూక్యా బుజ్జిని హత్య చేసిన భూక్యా రాముని చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. సోమవారం కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

మస్టర్లు దిద్ది.. కూలీలకు ఎక్కువ చెల్లించి..

'ఉపాధి హామీ' సామాజిక తనిఖీలో అవకతవకలు

తొర్రూరు, మార్చి 17: మండలంలోని 29గ్రామాల్లో 2023 - 2024 సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో కూలీలకు రూ.3,38,50,285 వేజ్ పేమెంట్, మెటీరియల్ పేమెంట్‌గా రూ.26,56,609 చెల్లించి మొత్తం రూ.3,62,06,894 విలువైన పనులు నిర్వహించారు. 15వ విడత సామాజిక తనిఖీ బృందం మండలంలో మూడు రోజుల పాటు తనిఖీలు నిర్వహించింది. సోమవారం వెలికట్టె, వెంకటాపురం, మడిపల్లి, చెర్లపాలెం, జమాస్థాన్‌పురం, సోమారం, కొమనపల్లిలో గ్రామసభలు నిర్వహించి తనిఖీ వివరాలు వెల్లడించారు. వెలికట్టెలో రూ.19,83,214 వేజ్ పేమెంట్, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.40,371 పనులు జరిగినట్లు తెలిపారు. సిబ్బంది మస్టర్లు దిద్ది, కూలీలకు తక్కువ డబ్బులు చెల్లించడంతోపాటు చేయని పనులకు ఎక్కువగా చెల్లించినట్లు వెల్లడించారు. ఎంఐ ట్యాంకు వద్ద 48 మంది కూలీలు పనులు చేయగా రూ.9,167 చెల్లించలేదు. క్వాంటిటీ తక్కువగా చూపి రూ.3,353 బిల్లులు చేశారు. ఎంబీలో తక్కువగా నమోదు చేసి పేమెంట్ ఎక్కువగా చేసినట్లు గుర్తించారు. వెలికట్టె పోస్టాఫీసులో కూలీల డబ్బులు జమ అయినప్పటికీ వారికి చెల్లించక ఇబ్బందులకు గురి చేశారు. వెంకటాపురంలో మస్టర్ ముగిసిన తర్వాత హాజరైనట్లు చూపి రూ.3,446 అధికంగా చెల్లించారు. ఫీడర్ చానల్ వర్క్స్‌లో రికార్డులు లేకుండానే రూ.59వేలు చెల్లించారు. సంతకాలు లేకుండానే రూ.3,500 చెల్లించినట్లు గుర్తించారు. చెర్లపాలెంలో ఈకేవైసీ లేక పనులు చేసిన వారికి డబ్బులు చెల్లించలేదు. ప్రతి గ్రామంలో టీఏ, పీఏఎఫ్‌లు ఇష్టారాజ్యంగా వ్యవహరించి అవకతవకలకు పాల్పడ్డారని తనిఖీ బృందం తెలిపింది. పంచాయతీ కార్యదర్శులు సుమన్, ప్రభు, ఎస్సార్పీ చెన్నకేశవ్, డీఆర్పీ వికాస్, శ్రీశైలం, రామ్మూర్తి పాలొన్నారు.

చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలి

ధర్నా చేస్తున్న చిన్న కాంట్రాక్టర్లు

మహబూబాబాద్ రూరల్, మార్చి 17 : మహబూబాబాద్ మున్సిపాలిటీ పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లులు చెల్లించాలని మున్సిపాలిటీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ బాధ్యులు మార్నేని కిరణ్, బోయినపల్లి లక్ష్మణరావు అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఏడాదిగా మున్సిపాలిటీలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం విడుదల చేయలేదని, దీంతో తమ జీవితం దుర్భరంగా మారిందన్నారు. మున్సిపాలిటీ నిర్వహించిన సీడీఎఫ్, జనరల్ ఫండ్, ప్లాన్‌గ్రాంట్, టీఎఫ్ ఐటీడీఎస్, పట్టణ ప్రగతి పనులు చేయగా, రూ.50కోట్ల పనులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అప్పులు తెచ్చి పనిచేస్తే బిల్లులు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్లు, ఉప్పలయ్య, మార్నేని రఘు, సుధాకర్, రాజేశ్, ఎల్లయ్య, సమ్మద్, సతీష్, శ్రీకాంత్, ఆనంద్, అనిల్, రాందాస్ పాల్గొన్నారు.

అభ్యసన ఫలితాలు సాధించేలా బోధన చేయాలి

తొర్రూరు: అమ్మాపురం పాఠశాలలో మాట్లాడుతున్న డాక్టర్ ఎస్ఎం అహ్మద్

తొర్రూరు/ పెద్దవంగర/ నెల్లికుదురు, మార్చి 17: విద్యార్థులు అభ్యసన ఫలితాలు సాధించేలా బోధించాలని ఎస్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎం అహ్మద్ అన్నారు. సోమవారం జిల్లాలోని తొర్రూరు మండలం అమ్మాపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, పెద్దవంగర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, నెల్లికుదురు మోడల్ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలు పరిశీలించి, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల లైబ్రరీ, ఇటీవల ప్రారంభించిన కృత్రిమ మేధస్సు ప్రయోగశాలను సమర్థంగా వినియోగించాలని సూచించారు. ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించాలన్నారు. తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, జిల్లా కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్, హెచ్ఎంలు జీ యాకుబ్‌రెడ్డి, టీ వెంకటేశ్వర్లు, సీఆర్పీ భాస్కర్ పాల్గొన్నారు. పెద్దవంగర ఎంఈఓ శ్రీనివాస్, కేజీబీవీ ఎస్ఓ స్రవంతి పాల్గొన్నారు. నెల్లికుదురులో జిల్లా కో ఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ పాల్గొన్నారు.

తొర్రూరులో భద్రాద్రి బ్యాంక్ ప్రారంభం

కొత్త బ్రాంచిని ప్రారంభిస్తున్న చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి

తొర్రూరు, మార్చి 17: స్థానిక పట్టణంలోని సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురుగా, సన్నూరు డొంక రోడ్డులో భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ 19వ శాఖను బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మహబూబాబాద్ జిల్లా సహకార అధికారి నారపోగు వెంకటేశ్వర్లు విశిష్ట అతిథిగా పాల్గొని స్ట్రాంగ్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ ఒకే ఒక్క శాఖతో ప్రారంభమైన తమ బ్యాంక్ ఇప్పుడు 19శాఖల వరకు విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం బ్యాంక్ రూ.930కోట్ల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నదని, గృహ, వ్యాపార, విద్య, చిన్న తరహా పరిశ్రమలు, చిరువ్యాపారాలకు తక్కువ వడ్డీపై రుణాలు అందిస్తున్నామని చెప్పారు. బ్యాంక్ సీఈఓ దాసరి వేణుగోపాల్, బ్యాంక్ డైరెక్టర్లు దేవత రాజారావు, మద్ది పిచ్చయ్య, వైస్ చైర్మన్ సన్నె ఉదయప్రతాప్, వేములపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇసుక ఉచితంగా ఇవ్వాలి

గూడూరు: కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న తాపీమేస్త్రీలు

దంతాలపల్లి/ గూడూరు/ కేసముద్రం, మార్చి 17: కొత్త భవనాలు, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇవ్వాలని కోరుతూ ఈనెల 20న తలపెట్టిన కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య పిలుపునిచ్చారు. ధర్నా కరపత్రాలను సోమవారం దంతాలపల్లిలో ఆవిష్కరించిన ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుకపై విధించిన నూతన ఆంక్షలతో ఇసుక ఖరీదైన సరుకుగా మారి బిల్డింగ్ కార్మికులకు పనిలేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. మండల అధ్యక్షుడు కారపాటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి సంపెట విష్ణు, కోశాధికారి పులిగుజ్జ కృష్ణయ్య, కార్యదర్శి నెమ్మది వెంకన్న, జంపయ్య, బాబు పాల్గొన్నారు. గూడూరులో కరపత్రాను తాపీమేస్త్రీల సంఘం మండల అధ్యక్షుడు చెల్పూరి శ్రీశైలం ఆవిష్కరించి మాట్లాడారు. తాపీమేస్త్రీలు ఎండీ అంకూస్, సట్ల వెంకన్న, లక్ష్మీనారాయణ, ఎర్ర యాకూబ్, నాంపెల్లి వెంకన్న, దయ్యాల ఉపేందర్, జానీ, రత్నం, కొంకటి బాబు, రమేశ్ పాల్గొన్నారు. కేసముద్రంలో కరపత్రాలను భవన నిర్మాణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల సభ్యత్వం రెన్యువల్ కోసం వెబ్‌సైట్ ఓపెన్ కాక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముల్క మురళి, గుంజపొడుగు శ్రీనివాస్, నెలకుర్తి ఉప్పలయ్య, ముప్ప రవి, పొడుగంటి రామ్మూర్తి, మేకల వెంకన్న, దాసరి ఎల్లయ్య, కొండబోయిన వెంకన్న, ఇమ్రాన్ ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గార్ల, మార్చి 17: గిరిజన ఆశ్రమ పాఠశాల డైలీవైజ్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సోమవారం ఆశ్రమ పాఠశాల ఎదుట సమ్మెకు దిగారు. ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీవో నంబర్ 64 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెకు సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. గార్ల, బయ్యారం మండలాల ఆశ్రమ పాఠశాల కార్మికులు పాల్గొన్నారు.

స్నేహితుడి వివాహానికి ఆర్థికసాయం

గూడూరు, మార్చి 17: స్నేహితుడి వివాహానికి చిన్నప్పుడు తమతో కలిసి చదువుకున్న స్నేహితులు సోమవారం ఆర్థికసాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన నలగొండ అనిల్ అనాథ. 2003-04లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు అతడి వివాహ ఖర్చుల కోసం రూ.68వేలు సేకరించి సోమవారం రిసెప్షన్‌లో అందించారు. ఈ కార్యక్రమంలో చీర కుమార్, బల్సుకూరి సంపత్, కోట్య, రజిత, చందర్, సాంబయ్య, చెల్పూరి రాజు, హుస్సేన్, దేవా, బోజ్యా, సుందర్, రాజు, అశోక్, కుమార్, ఈశ్వర్, సునీల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కంటి పరీక్షలు

మహబూబాబాద్ రూరల్, మార్చి 17: రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా (ఆర్‌బీఎస్‌కే) ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మురళీధర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 633 మందికి సూక్ష్మ కంటి లోపాలు ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. అందులో మొదట విడతగా 274 మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రోగ్రాం అధికారి లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, నోడల్ అధికారి డాక్టర్ కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఇనుగుర్తి, మార్చి 17: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు చీదురు రాము తండ్రి చీదురు సోమయ్య (65) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సోమవారం మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. 50కేజీల బియ్యాన్ని అందించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నీలం దుర్గేశ్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, పింగిళి శ్రీనివాస్, గుజ్జు నూరి వెంకన్న, పప్పుల వెంకన్న, గాడుదుల రాజాలు, దార్ల భాస్కర్, మనోజ్, హరీశ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి రెడ్యా

డోర్నకల్, మార్చి 17: మండలంలోని అందనాలపాడుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కనిశెట్టి శేషగిరిరావు(90) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ ధరంసోత్ బాలునాయక్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, మాజీ సర్పంచ్ అంగోత్ మోహన్, బీఆర్ఎస్ నాయకులు మధు, హైమవతి